## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.12-10-2018.**

## **వరకట్నం వేధిపు కేసులో ముగ్గురు నిందితులకు ఏడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని**కంకిపాడు పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.256/2012 సెక్షన్ 498 (ఎ), 304(బి) ఐ.పి.సి కేసులో** నిందితులైన కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామానికి చెందిన 1) కొండేటి రవిశంకర్(32), 2) కొండేటి బాల గోపాల కృష్ణ(27), 3) కొండేటి లక్ష్మణరావు(51)లపై ది.12.10.2018న మహిళా సెషన్స్ న్యాయస్థానంలో నేరం రుజువైనందున నిందితులకు ఒక్కొక్కరికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, యర్రపాలెంకు చెందిన సిరియాల వెంకటరావు తన కుమార్తె అయిన మహితకు కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామానికి చెందిన కొండేటి రవిశంకర్‌కు ఇచ్చి 02.08.2012న విజయవాడ కనకదుర్గ గుడిలో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది వివాహ సమయంలో పసుపు కుంకుమ క్రింద రూ.80 వేలు ఇవ్వగా ఇంకా రూ.20 వేలు ఇవ్వవలసి ఉండగా పెళ్ళియిన మూడు నెలలు తన కుమార్తెను బాగేనే చూచుకుని ఆ తురువాత నుండి పసుపు కుంకుమ క్రింద ఇవ్వ వలసిన రూ.20 వేలు తీసుకు రమ్మని పై నిందితులు ముగ్గురు తన కుమార్తెను వేదిస్తుండగా తన కుమార్తె దగ్గరకు వెళ్ళి సర్ది చెప్పి ఇవ్వవలసని రూ.20 వేలు ఇస్తానని చెప్పి రావడం జరిగింది. అయిన వారిలో ఏవిధ మైనమార్పురాక పోవడంతో ది.22.11.2012న మహితను పై నిందితులు పెట్టే బాదను తట్టుకోలేక పురుగుల మందు త్రాగడం జరిగింది. ఆదే రోజు తన అన్నయ్య అయిన గోపీచందు గుడివాడ పనిమీద వెళ్ళి వస్తూ తన చెల్లి అయిన మహిత ఇంటికి వెళ్ళగా తన చెల్లి చనిపోయి ఇంటిముందు పడుకోపెట్టడం జరిగింది.

ఈ క్రమంలో మృతురాలి తండ్రి అయిన సిరియాల వెంకటరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ గుణరామ్ గారు కేసు నమోదు చేయగా ఈస్ట్ జోన్ ఏసిపిలు శ్రీ ఎస్.రాఘవరావు మరియు శ్రీమతి ఎస్.కె.షకీలా భాను గారు కేసును దర్యాప్తు చేసి నిందితులు అయిన కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామానికి చెందిన 1) కొండేటి రవిశంకర్(32), 2) కొండేటి బాల గోపాల కృష్ణ(27), 3) కొండేటి లక్ష్మణరావు(51)లను ది.26.11.2012న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితులైన కంకిపాడు మండలం, తెన్నేరు గ్రామానికి చెందిన 1) కొండేటి రవిశంకర్(32), 2) కొండేటి బాల గోపాల కృష్ణ(27), 3) కొండేటి లక్ష్మణరావు(51)లపై ది.12.10.2018న నేరం రుజువు కావడంతో మహిళా సెషన్స్ కోర్టు జడ్జి శ్రీమతి ఎం.భబిత గారు నిందితులకు ఒక్కొక్కరికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.1,500 జరిమానా విధిస్తూ తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ గరిమెళ్ళ దైవప్రసాద్ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో 20 మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---